




వ్యవస్థాపకులు
శ్రీ బి.ఎన్.శాస్త్రి

# మూసీ

సాహిత్య సాంస్కృతిక చారిత్రక

చదివి దాచుకోదగిన ఏకైక తెలుగు మాసపత్రిక

సంపుటి : 27 సంచిక : 10
ఆగస్టు - 2024
'క్రోధి' శ్రావణం మాసం

ISSN 2457-0796

UGC APPROVED JOURNAL

సంపాదకులు (EDITOR)
సాగి కమలాకర శర్మ
SAGI KAMALAKARA SHARMA

సహ సంపాదకులు (ASSOCIATE EDITOR)
డా. దత్తయ్య అట్టెం
Dr. DATTAIAH ATTEM

Printed and Published by
**B. MANOHARI**

*Type Setting at :*
**Kavyasree Graphics**
Ph: 934 797 1177

Printed at : Sri Sai Process
Ph. 27563075

విడిప్రతి : 20/-
సంవత్సర చందా : 200/-
శాశ్వత సభ్యత్వం : 2500/-
(పది సంవత్సరాలు మాత్రమే)

చెక్కులు, డి.డి.లు 'మూసీ తెలుగు మాసపత్రిక'
(MUSI Telugu Monthly Magazine)
పేరుపై మాత్రమే పంపాలి.

వివరాలకు : మేనేజర్, మూసీ మాసపత్రిక,
2-2-1109/బికె - ఎల్ఐజి-10,
బతుకమ్మకుంట, బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్
- 500 013 .. ఫోన్ : 934 797 1177
email : editormusi@gmail.com992

## ఈ సంచికలో ...

### వ్యాసాలు


తెలంగాణలో స్వాతంత్ర్యోద్యమం ... డా. వెల్దండి శ్రీధర్ 7
ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల భవనం : కళ మరియు వాస్తు శిల్పం ... డా.శివానంద్ యాలాల 13
ప్రశ్న + ఉద్యమం + వివాదం = ఎస్వీ ... డా. సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి 17
అష్టవిధ శృంగార నాయికలు - కావ్య సమన్వయం ... డా. గరికిపాటి గురజాడ 19
తెలంగాణలోని 33 జిల్లాల పేర్లు - మూలాలు ... డా. కోర్గ సత్యనారాయణ 25
వెలుదండ సాహితీ సౌగంధిక సౌరభం (సృజనానందం) ... డా.మంత్రి శ్రీనివాస్ 31
మహాభారతం:'ధర్మ' ప్రశ్నలు - 'భీష్మ' సమాధానాలు-8 ... డా. అట్టెం దత్తయ్య 37
ధూర్జటి శ్రీకాళహస్తి మాహాత్మ్యము - చమత్కారాలు ... డా. డి. ప్రవీణ 41
అన్నమాచార్య కీర్తనలు - నవవిధ భక్తి మార్గాలు ... డా. గిరాజ శేషమాంబ 44
ఈ పాటకు యాభై ఏండ్లు ... ఆవాల హరిబాబు 47
తెలుగు భాషా సాహిత్య విప్లవ యోధుడు - గిడుగు ... డా. కె.వి.ఎన్.డి.వరప్రసాద్ 49
బహుజన మంగళోపనిషత్ ... డా. ఎస్. రఘు 51

### సమీక్షలు

కవిత్వపు కొత్త కొలమానం - 'అనిర్వచనం' కవితా సంపుటి ... డా. పి.విజయ్‌కుమార్ 54
శాసన మరందము ... ధూళిపాళ అరుణ 57
వైభవంగా ఆవిష్కృతమైన 'గురుతరం' ... ప్రవీణ్ కుమార్ బోళ్ళ 59
స్వీకృతి ... 61

### కవితలు

స్నేహమె స్వర్ణతుల్యమగు ... రాయప్రోలు సీతారామ శర్మ - 5; తుకారాం అభంగం ... డా. మంత్రి శ్రీనివాస్ - 6; రచనల్లో సినారె ... ఏ. సాకి - 12; ఫాల్సిఫికేషన్ .. డా. తిరునగరి శరత్‌చంద్ర - 24; నవీన లోకపు ఆవిర్భావానికి ... ఆర్. నవజీవన్ రెడ్డి - 30; ఏకీకరణం ... ఆచార్య వెలుదండ నిత్యానందరావు - 50; స్వార్థం ఉంటే బాగుండు ... ధూళిపాళ్ళ మాధవీ కిశోర్ -62.



ఈ పత్రికలోని వ్యాసాలు, కథలు, కవితలు, అభిప్రాయాలు ఆ యా రచయితల సొంతమే కాని పత్రికకు ఆ అభిప్రాయాలతో ఎటువంటి సంబంధం లేదు.

*Printed, Published and Owned by :*
**B. MANOHARI,** 2-2-1109/BK-LIG-10, Bathukamma Kunta, Bagh Amberpet, Hyderabad - 500 013. Telangana.
*Office :* 2-2-1109/BK-LIG 10, Bathukammakunta, Bagh Amberpet, Hyderabad -13.
*Printed at* Sri Sai Process, 3-4-612/1, Narayanguda, Hyderabad - 500 029. Telangana.
*Editor :* **Dr. Sagi Kamalakara Sharma. RNI No. 37723/80**

ISSN 2457-0796 UGC CARE List Approved Journal
మూసీ మాసపత్రిక సంపుటి -27 : సంచిక - 10  హైదరాబాద్ ఆగస్టు : 2024

# మహాభారతం: 'ధర్మ' ప్రశ్నలు – 'భీష్మ' సమాధానాలు–8

**డా. అట్టెం దత్తయ్య**, సహాయాచార్యులు, ఎస్వీ కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం. ఫోన్ : 9494715445

'మాట'ను సాహిత్య గ్రంథాలలో పదునాలుగు విధాలుగా వాడినట్లు కనబడుతుంది. అర్థాలను గమనిస్తే... 'వాక్యము' **"మాటన వాక్యమై యొసగు..."** (ఆం.భా.1.111) 'సందేశము' **"కృష్ణు జూచిన న్ననమరవిభుడు, పనిచె నీకొక్క మాట చెప్పంగ ననియె..."** (ప్రభా.216) 'విషయము' **"నీవాప్పుడవు గావున నొక్కమాట యడిగిన..."** (హర.4.22) 'హితోక్తి' **"అని యనేక ప్రకారంబుల బోధించిన తల్లి మాటలు చెవులు సోకనీక..."** (కాశీ.4.98) చరిత్ర, నింద, వాగ్దండం, తిట్టు, వివాదం, లోకోక్తి, సూక్తి, శాస్త్రయుక్తి, ఆజ్ఞ, ప్రతిజ్ఞ, ప్రార్థన' మొదలైన అనేక అర్థాలతో 'మాట'ను వాడుతుంటారు. అంటే మాటే అన్ని రకాలుగా చక్రం తిప్పుతుందని తెలుస్తుంది. ఇట్లాంటి 'మాట'ను 'దానం'తో పోలుస్తూ ధర్మరాజు ఒక ప్రశ్న వేసాడు.

ప్రశ్న : **"దానం, ప్రియభాషణం అనే రెండింటిలో ఏది ఎక్కువ ప్రీతి కలిగిస్తుంది?"** (అను.4.381)

సమాధానం : ధర్మరాజు ప్రశ్నకు భీష్ముడు ఒకే మాటలో **'ఆ రెండు మంచి పద్ధతులే, అవతలివారి తీరెరిగి నడవాలి'** అని సమాధానం చెప్పాడు. దానం ప్రీతికరమైందని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. మంచి మాటల గురించి తెలిపే కథ ఒకటి చెపుతాను వినుమని మొదలుపెట్టాడు.

బుద్ధిమంతుడైన ఒక బ్రాహ్మణుడు వుండేవాడు. ఏదో పనిమీద అడవికి వెళ్ళాడు. అది జన సంచారం లేని అడవి. భయంకరమైన రాక్షసుడు అతణ్ణి తినడానికి పట్టుకున్నాడు. ఆ బ్రాహ్మణుడు మంచిమాటలు ప్రయోగించేవాడై, ఏవిధమైన కలతపాటు లేకుండా ఆ రాక్షసుడి మొగం చూస్తున్నాడు. ఆ బ్రాహ్మణుడి ధైర్యం చూసి, అతడి ఉదాత్తభావం గమనించాడు. సంతోషించి రాక్షసుడు ఇలా అన్నాడు.

**"ఇదిగో, బాపనయ్యా! నేను అడిగిన ప్రశ్నకి సమాధానం చెప్పావా, నిన్ను వదిలేస్తాను. లేదా, నీమాంసం తింటాను"** అని **'నా శరీరం కృశించిపోవడానికి, వెలవెలబోవడానికి కారణం ఏమిటి?'** అని అడిగాడు.

రాక్షసుడి ప్రశ్న విన్న బ్రాహ్మణుడు తొందరపడకుండా కొంతసేపు విచారించాడు. తర్వాత ఇలా అందుకున్నాడు.

"మహాపురుషా! దయాపరులు, ఉత్తములైన మీ వంటి వారు అడిగినప్పుడు తోచినవిధంగా చెప్పడంకంటే మేలు ఏముంటుంది నాకు? చెపుతాను విను.



నీ చెడ్డతనం వల్ల చుట్టాల్ని ఎడబాసి పశ్చాత్తాపపడినపుడూ; పేదరికం వచ్చి ధనం కావాలని తాపత్రయ పడినపుడూ; మొగమాటం వల్ల ఇతరుల చేత చిక్కిపోగా నిన్ను గెలిచానని అతడు చంకలు గుద్దుకున్నపుడు; తగినవాడనుకొని వొకరికి నువ్వు మేలు చేస్తే అది తన పౌరుషం వల్లే జరిగిందని అతడు బడాయి చెప్పుకున్నప్పుడూ; దుర్మతులు నీ గుణాలు పొగిడి, బుద్ధిమంతులు పొగడకుండా వుంటే నువ్వు సిగ్గుపడినప్పుడూ శరీరం చిక్కిపోతుంది. వెలవెలపోతుంది.

ఇంతేకాదు తగువిధంగా మాటలు సభలో పలికినపుడు అంగీకరించకపోవడం, నీ భార్యకి నీ తప్పు తెలిసిపోయి ఆమె బాధ పడినప్పుడు ఆమెని నువ్వు ఓదార్చకపోవడం, నీ ధనం ఇతరులు దోచుకోవాలని చూస్తున్నపుడు దాన్ని రక్షించుకోవాలని భావించక పోవడం, నీచుడు నిన్ను దూషిస్తుంటే అది నిజమే అని నీ బంధువులు భావించడం, నువ్వు చేస్తున్న మంచిపనులు చూసి నీ స్నేహితులు అదంతా మాయ అని భావించడం, దుఃఖం, సంపద, గౌరవం కలిగినపుడు వాటిని వెలిబుచ్చలేకపోవడం వీటిలో ఏ ఒక్కటి కలిగినా కూడా శరీరం చిక్కిపోతుంది. వెలవెలపోతుంది.

భార్య, కొడుకు, అల్లుడు మంచి నడవడి లేనివారై తిప్పలబెట్టడం, తల్లీ తండ్రీ అన్నదమ్ములూ రోగాలతో బాధపడినా, వెనకజన్మలో హత్యలు చేసినా, దుర్బుద్ధితో ఇతరుల ధనాన్ని అపహరించినా, కష్టార్జితమైన ధనం వ్యర్థంగా పోగొట్టుకున్నా, బంధువులు కాలం చేసినా, మొగమాటపడి దుర్మార్గుడికి సాయంచేసి తన కీర్తికి కళంకం తెచ్చుకున్నా, ఎంతో కాలం కష్టపడి ప్రయత్నపూర్వకంగా చేసినపని ఒక్క పొరపాటుతో పగవాడితో పాడైపోయినా శరీరం చిక్కిపోతుంది" అని చెప్పాడు.

బ్రాహ్మణుడి మంచిమాటలు విన్న రాక్షసుడు సంతోషించాడు. మెచ్చుకున్నాడు. ఇలా వుంటుంది మంచిమాటల మహిమ అని భీష్ముడు తెలియచేసాడు.